


ఒంగోలు : ఓటు హక్కు వినియోగించుకున్న మేయర్ గంగాడ సుజాత, శిద్దా సుధీర్‌బాబు, శృతి దంపతులు, బాలినేని ప్రణీత్‌రెడ్డి


సోదరి ధనలక్ష్మితో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి



ఒంగోలు : ఓటు హక్కు వినియోగించుకున్న యువతులు

అంచనాలకు మించి..!


ఒంగోలు : సెయింట్ జేవియర్స్ పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్ల సెల్‌ఫోన్లు భద్రపరుస్తున్న పోలీసులు


చీమకుర్తిలో పోలింగ్ బూత్‌ను సందర్శిస్తున్న జేసీ అభిషిక్త్‌కిషోర్


కొత్తపట్నం : ఓటు వేస్తున్న పీడీసీసీబీ చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య

- భారీగా ఓటు హక్కు వినియోగించుకున్న పట్టభద్రులు, ఉపాధ్యాయులు
- ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ
- పటిష్ట బందోబస్తుతో ప్రశాంతం

ఒంగోలు రూరల్: ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా సోమవారం నిర్వహించిన పోలింగ్ ప్రక్రియలో పట్టభద్రులు, ఉపాధ్యాయులు అంచనాలకు మించి భారీ సంఖ్యలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. పటిష్ట బందోబస్తు మధ్య ప్రశాంతంగా పోలింగ్ ముగిసింది. ఒంగోలు నియోజకవర్గంతో పాటు సంతనూతలపాడు నియోజకవర్గంలోనూ అత్యధిక శాతం పోలింగ్ నమోదైంది. ఒంగోలులోని పలు పోలింగ్ కేంద్రాలను వైఎస్సార్ సీపీ రీజినల్ కో ఆర్డినేటర్, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి సందర్శించారు. పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు, నాయకులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఒంగోలు నగరంలోని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ కార్యాలయం, ఒంగోలు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలోని మహిళా మండలి భవనం, డీఆర్‌ఆర్‌ఎం హైస్కూలులో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకున్నారు. డీఆర్‌ఆర్‌ఎం హైస్కూల్లో అమ్మనబ్రోలుకు చెందిన ప్రైవేటు పాఠశాల మహిళా టీచర్ ఓటు హక్కు వినియోగించుకునేందుకు వచ్చి స్పృహ తప్పి కిందపడిపోయింది. అక్కడున్న ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు ఆమెకు ప్రాథమిక చికిత్స చేసి 108లో జీజీహెచ్‌కి తరలించారు. ఎంపీడీవో కార్యాలయంలోని మహిళా మండలి భవనంలో 56 మంది ఉపాధ్యాయ ఓటర్లకుగానూ 52 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయంలో 1,035 మందికిగానూ 802 ఓట్లు పోలయ్యాయి.

కొత్తపట్నం మండలంలో పట్టభద్రులు 82.70 శాతం, ఉపాధ్యాయులు 97.40 శాతం ఓటింగ్...

కొత్తపట్నం: మండలంలో 15 పంచాయతీలు ఉండగా, పట్టభద్రులు 82.70 శాతం, ఉపాధ్యాయులు 97.40 శాతం ఓటు హక్కు వినియోగించుకున్నారు. మండలంలో 1,376 పట్టుభద్రుల ఓట్లకుగానూ 1,130 ఓట్లు పోలయ్యాయి. పురుషులు 779 మంది, మహిళలు 351 మంది ఓటేశారు. ఉపాధ్యాయుల్లో పురుషులు 46 మంది, మహిళలు 29 మంది ఓటేశారు. పీడీసీసీబీ చైర్మన్ మాదాసి వెంకయ్య, ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి, జిల్లా అగ్రికల్చర్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ ఆళ్ల రవీంద్రరెడ్డి ఓటు హక్కు వినియోగించుకున్నారు. తహసీల్దార్ బీవీ రమణారావు, ఎస్సై కొక్కిలగడ్డ మధుసూదన్‌రావు పర్యవేక్షించారు. డాక్టర్ వైష్ణవి ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేశారు. బ్యాలెట్ బాక్సులకు సీలు వేసి అధికారిక కౌంటర్ ప్రాంతానికి తరలించారు.

సంతనూతలపాడు నియోజకవర్గంలో పట్టభద్రులు 79.5 శాతం, ఉపాధ్యాయులు 93 శాతం...

చీమకుర్తి: సంతనూతలపాడు నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో పట్టభద్రుల 79.5 శాతం, ఉపాధ్యాయుల 93 శాతం ఓటు హక్కు వినియోగించుకున్నట్లు రెవెన్యూ అధికారులు వెల్లడించారు. మండలాల వారీగా పరిశీలిస్తే.. చీమకుర్తి మండలంలో పట్టభద్రుల ఓటర్లు మొత్తం 2,009కిగానూ 1,636 ఓట్లతో (81.4 శాతం), ఉపాధ్యాయ ఓట్లు మొత్తం 126కిగానూ 123 ఓట్లు (97.6 శాతం) పోలయ్యాయి. సంతనూతలపాడు మండలంలో పట్టభద్రుల ఓట్లు 2,324కిగానూ 1,713 (73.7 శాతం), ఉపాధ్యాయ ఓట్లు 181కిగానూ 163 (90 శాతం) పోలయ్యాయి. మద్దిపాడు మండలంలో పట్టభద్రుల ఓట్లు మొత్తం 1,346కిగానూ 1,096 (81.4 శాతం), ఉపాధ్యాయ ఓట్లు 91కిగానూ 86 ఓట్లు (94.5 శాతం) పోలయ్యాయి. నాగులుప్పలపాడు మండలంలో పట్టభద్రుల ఓట్లు మొత్తం 2 వేలకుగానూ 1,626 ఓట్లు (81.3 శాతం), ఉపాధ్యాయ ఓట్లు 117కిగానూ 107 ఓట్లు (91.4 శాతం) పోలయ్యాయి.

జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు, మాజీ ఎమ్మెల్యే శివప్రసాదరెడ్డి పర్యటన...

చీమకుర్తి, సంతనూతలపాడు మండలాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌ల వద్ద ఓటర్లు ఉదయం నుంచే బారులుదీరారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, సంతనూతలపాడు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి పర్యటించారు. చీమకుర్తిలో వైఎస్సార్ సీపీ తరఫున ఏర్పాటు చేసిన ఓటర్లకు స్లిప్పుల పంపిణీ శిబిరం వద్ద ఓటర్లకు ఓటు వేయడంపై అవగాహన కల్పించారు. మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి, ఆయన సోదరి బూచేపల్లి ధనలక్ష్మి చీమకుర్తిలోని పట్టభద్రుల పోలింగ్ బూత్ వద్ద ఓటు హక్కును వినియోగించుకున్నారు. మాజీ ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్ కూడా చీమకుర్తిలో తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. వైఎస్సార్ సీపీ శిబిరం వద్ద ఆ పార్టీ పట్టణ కన్వీనర్ క్రిష్టిపాటి శేఖరరెడ్డి, రూరల్ మండల కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు, ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ సభ్యుడు వేమా శ్రీనివాసరావు, స్థానిక నాయకులు ఓటర్లకు సహాయ సహకారాలు అందించారు. సంతనూతలపాడులోని పోలింగ్ బూత్‌లో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. చీమకుర్తిలో పోలింగ్ ప్రక్రియను జేసీ అభిషిక్త్‌కిషోర్‌తో పాటు తహసీల్దార్ పీ మధుసూదన్‌రావు పర్యవేక్షించారు.


చీమకుర్తి : ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి చర్చ

మద్దిపాడు మండలంలో...

మద్దిపాడు: గతంలో ఎన్నడూ లేని విధంగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో మండలంలో భారీగా ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఉదయం 10 గంటల వరకూ 13.97 శాతం ఓట్లు మాత్రమే పోలయ్యాయి. పది నుంచి 12 గంటల వరకూ 34 శాతం పోలయ్యాయి. 12 నుంచి 2 గంటల వరకూ అదనంగా మరో 20 శాతం ఓట్లు పోలై 54.68 శాతంగా నమోదైంది. సాయంత్రం 4 గంటలకు పోలింగ్ ముగిసే సమయానికి 81.42 శాతం ఓట్లు పోలయ్యాయి. బూత్‌ల వారీగా 58వ నంబర్ పోలింగ్ బూత్‌లో మొత్తం 700 ఓట్లకుగానూ 581 ఓట్లు పోలయ్యాయి. వీరిలో పురుషులు 400, స్త్రీలు 181 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 58ఏ నంబర్ పోలింగ్ బూత్‌లో మొత్తం 515 ఓట్లు పోలవగా, వారిలో పురుషులు 374, స్త్రీలు 141 మంది ఉన్నారు. మొత్తంగా పట్టభద్రుల పోలింగ్ శాతం 81.42గా నమోదైంది. ఉపాధ్యాయులకు సంబంధించి బూత్ నంబర్ 33లో మొత్తం ఓట్లు 91 కాగా, 86 పోలయ్యాయి 94.50 శాతం పోలింగ్ నమోదైంది. తహసీల్దార్ లక్ష్మీనారాయణ, ఎస్సై శ్రీరామ్ పర్యవేక్షించారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు పర్యటించి ఓటింగ్ సరళిపై స్థానిక నాయకులతో మాట్లాడారు. ఆయన వెంట వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మండవ అప్పారావు, ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ ఇనగంటి పిచ్చిరెడ్డి, పలువురు మండల నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

నాగులుప్పలపాడు మండలంలో...

నాగులుప్పలపాడు: మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసినట్లు తహసీల్దార్ అశోక్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన పోలింగ్.. 4 గంటల వరకు కొనసాగింది. ఉపాధ్యాయుల ఓట్లు మొత్తం 117కిగానూ 107 ఓట్లు పోలయ్యాయి. పట్టభద్రుల ఓట్లు మొత్తం 2,102కిగానూ 1,541 పోలయ్యాయి. ముప్పాళ్ల గ్రామానికి చెందిన వైకుంఠ సరిత పోలింగ్ కేంద్రం వద్ద సొమ్మసిల్లి పడిపోయింది. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ట్రస్టు ప్రత్యేకాధికారి డాక్టర్ యాదల అశోక్, వైద్య సిబ్బంది చికిత్స అందించి పోలీసు వాహనంలో ఇంటికి చేర్చారు. పోలింగ్ సరళిని సంతనూతలపాడు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు నాయకులతో కలిసి సమీక్షించారు. ఎస్సై హరిబాబు బందోబస్తు నిర్వహించారు.



ఒంగోలు : ఓటు హక్కు వినియోగించుకున్న దంపతులు


ఒంగోలు : స్పృహ తప్పి పడిపోయిన టీచర్‌ను అంబులెన్స్‌లో ఎక్కిస్తున్న వైద్య సిబ్బంది


నాగులుప్పలపాడులో సొమ్మసిల్లిన మహిళా ఓటరుకు ఓఆర్‌ఎస్ అందజేస్తున్న డాక్టర్ అశోక్


ఒంగోలు : కలెక్టరేట్‌లోని కమాండ్ కంట్రోల్ సెల్‌లో వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్, జేసీ అభిషిక్త్‌కిషోర్


కొత్తపట్నం : ఓటింగ్ సరళిపై పర్యటిస్తున్న పీడీసీసీబీ చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య, నాయకులు


ఒంగోలు : సెయింట్ థెరిస్సా పోలింగ్ కేంద్రం వద్ద క్యూలో ఉన్న ఓటర్లు



ఒంగోలు : ఏకేవీకే జూనియర్ కాలేజీ పోలింగ్ బూత్ వద్ద క్యూలో ఉన్న ఓటర్లు


మద్దిపాడు : ఓటు వేసేందుకు బారులుదీరిన పట్టభద్రులు


ఒంగోలు : శర్మ కాలేజీ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్


సంతనూతలపాడులో ఓటు వేసిన దుంపా చెంచిరెడ్డి, నాయకులు


నాగులుప్పలపాడులో బారులుదీరిన ఓటర్లు

ముగిసిన సాయి మందిరం వార్షికోత్సవాలు


సాయినాథుని విగ్రహం వద్ద నృత్యం చేస్తున్న విద్యార్థులు

ఒంగోలు: స్థానిక సాయిబాబా సెంట్రల్ స్కూల్ ఆవరణలోని శ్రీసాయినాథుని ధ్యాన మందిరం వార్షికోత్సవాలు ఈ నెల 11న ప్రారంభమై సోమవారంతో ముగిశాయి. సాయిపథం షిర్డీ వారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించగా, ఒంగోలు, చుట్టుపక్కల ప్రాంతాల నుంచి మాత్రమే కాకుండా రాష్ట్ర నలుమూలల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి కూడా భక్తులు హాజరయ్యారు. మూడు రోజులపాటు నిరంతరాయంగా సాయినామ పారాయణతో పాటు శ్రీసాయినాథుని శరత్‌బాబూజీ సత్సంగ సంభాషణలను ఆడియో, వీడియో మాధ్యమాల ద్వారా గురు బంధువులు ఆలకించేందుకు, వీక్షించేందుకు చేపట్టిన చర్యలు ప్రశంసలు అందుకున్నాయి. శ్రీసాయిబాబా జీవిత విశేషాలపై ప్రత్యేకంగా కూర్చిన సాయి క్విజ్ కార్యక్రమంలో భక్తులు అనుసంధానం కావడానికి గల వివిధ మార్గాలపై గురు బంధువులు అందరూ సమావేశమై సమీక్షించుకున్నారు. చిన్నారులకు సాయిబాబా చిత్రాల డ్రాయింగ్, పెయింటింగ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు.

366 పొగాకు బేళ్ల అమ్మకాలు

ఒంగోలు రూరల్: స్థానిక పొగాకు వేలం కేంద్రం–2లో సోమవారం 366 పొగాకు బేళ్లను వ్యాపారులు కొనుగోలు చేశారు. మొత్తం 487 బేళ్లను అమ్మకానికి ఉంచగా, వాటిలో 73 బేళ్లు నోబిడ్ అయ్యాయి. కేజీ అత్యధిక ధర రూ.200 పలకగా, అత్యల్ప ధర రూ.195, సరాసరి ధర రూ.197.77 నమోదైనట్లు వేలం నిర్వహణ అధికారి కె.రామకృష్ణ తెలిపారు.